# DD9 వార్త
తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com

సంపుటి : 01 సంచిక : 64 ఆదివారం, అక్టోబర్ 19, 2025, పేజీలు - 06 వెల : 3/-


## బీసీబంద్ ఎఫెక్ట్ ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ రెట్టింపు ఛార్జీలు వసూలు



వివరాలు 3లో

## రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేయడం దారుణం




వివరాలు 3లో

## గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్..

### స్వదేశీ చిప్‌ను ప్రదర్శించిన అశ్విని వైష్ణవ్



- ఢిల్లీలో ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో మాట్లాడిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- స్వదేశీయంగా తయారైన సెమీకండక్టర్ వేఫర్‌ను సభలో ప్రదర్శన
- భారతదేశ డేటా దేశ సరిహద్దుల లోపలే ఉండాలని స్పష్టీకరణ
- అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేస్తున్న భారత్
- ప్రపంచ చిప్ డిజైనర్లలో 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారని వెల్లడి

ఢిల్లీ : భారతదేశపు సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతూ కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల సెమీకండక్టర్ చిప్‌లను మన దేశంలోనే డిజైన్ చేస్తున్నామని, ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌ను శాసించే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో మిగతా 2లో...




# తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగులపై చర్యలు

### త్వరలోనే చట్టం తీసుకుని వచ్చి వారిని ఆదుకుంటాం

- ఉద్యోగుల జీతాల్లో కోత విధించి తల్లిదండ్రులకు అందచేస్తాం
- త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి
- గ్రూప్-2 అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్18:
నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అందుకు అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే .. మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తానని అన్నారు. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో.. అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మిగతా 2లో...



## ఎపి ఉద్యోగులకు దీపావళి కానుక

- పెండింగ్‌లో ఒక డిఏ ఇవ్వడానికి అంగీకారం
- ఉద్యోగాల సంఘాల నేతలతో భేటీలో చంద్రబాబు
- గత ప్రభుత్వం అన్నీ పెండింగ్‌లో పెట్టిందని విమర్శ



అమరావతి,అక్టోబర్ 18:
రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో ఉండవల్లిలోని నివాసంలో సీఎం సమావేశమయ్యారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. నవంబరు ఒకటిన వారి ఖతాల్లో జమ చేస్తాం. ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.160 కోట్ల అదనపు భారం పడుతుంది. మిగతా 2లో...

## తెలంగాణలో వైద్య విద్యార్థులకు తీపి కబురు...

### భారీగా పెరిగిన ప్రభుత్వ పీజీ సీట్లు

- ప్రభుత్వ పీజీ వైద్య కళాశాలల్లో 102 ఎండీ సీట్ల పెంపు
- ఆమోదం తెలుపుతూ జాబితా విడుదల చేసిన ఎన్ఎంసీ
- మొత్తం 1376కు చేరిన ప్రభుత్వ పీజీ సీట్ల సంఖ్య
- అత్యధికంగా హైదరాబాద్ ఈఎస్ఐ లో 23 సీట్ల పెంపు
- ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్ వంటి కీలక విభాగాల్లో పెరిగిన సీట్లు
- మరో 50 డీఎన్‌బీ సీట్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు



2లో.

## భారత్-పాక్ సరిహద్దుల్లో బండి సంజయ్ పర్యటన..

### పంజాబ్ వరద బాధితులకు హామీ

హైదరాబాద్,అక్టోబర్18:
పంజాబ్ రాష్ట్రంలో వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటించారు. పాకిస్థాన్ సరిహద్దుల్లోని గురుదాస్‌పూర్ జిల్లా నంగ్లీతో పాటు పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. పంజాబ్‌లో భారీ వర్షాలు, వరదల కారణంగా 2 వేలకు పైగా గ్రామాలు నీట మునిగాయి. మిగతా 2లో...



## భగ్గుమన్న పాక్-ఆఫ్ఘన్

### ఆఫ్ఘన్‌తో సంబంధాలు తెంచుకుంటున్నట్లు పాక్ ప్రకటన

- భారత్‌కు ఆఫ్ఘనిస్థాన్ తొత్తుగా మారిందన్న పాక్ రక్షణ మంత్రి
- పాక్‌లో నివసిస్తున్న ఆఫ్ఘన్లు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశం
- సరిహద్దు ఘర్షణలు, వైమానిక దాడుల నేపథ్యంలో ముదిరిన వివాదం

పాకిస్థాన్:
పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఆఫ్ఘనిస్థాన్‌తో ఇకపై ఎలాంటి సంబంధాలు కొనసాగించబోమని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన ప్రకటన చేశారు. కాబూల్ ప్రభుత్వం.. భారత్, తెహ్రీక్-ఇ-తాలిబన్ మిగతా 2లో...



# బిసి బంద్ విజయవంతం



- ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన
- బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
- బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది
- బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు



హైదరాబాద్,అక్టోబర్18 : బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలం గాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు రంగాలన్నీ బంద్ పాటించాయి. మిగతా 2లో...

## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

- అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
- మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్



2లో.

## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

- ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి
- విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి
- అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన



2లో.

# తెలంగాణలో వైద్య విద్యార్థులకు తీపి కబురు..

## భారీగా పెరిగిన ప్రభుత్వ పీజీ సీట్లు

తెలంగాణలో పోస్ట్-గ్రాడ్యుయేట్ (పీజీ) వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) శుభవార్త అందించింది. రాష్ట్రంలోని 9 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా 102 ఎండీ సీట్లను పెంచుతూ శుక్రవారం కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ కళాశాలల్లో మొత్తం పీజీ సీట్ల సంఖ్య 1,274 నుంచి 1,376కు పెరిగింది. ఇది వైద్య విద్య ఆశావహులకు గొప్ప అవకాశంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.
తాజాగా పెరిగిన సీట్లలో హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రి కళాశాలకు అత్యధికంగా 23 సీట్లు కేటాయించారు. ఆ తర్వాత నల్గొండ వైద్య కళాశాలకు 19, రామగుండం, సూర్యాపేట కళాశాలలకు చెరో 16



సీట్లు లభించాయి. నిజామాబాద్, సిద్దిపేటలలో ఎనిమిది చొప్పున, ఉస్మానియా, నిమ్స్, మహబూబ్‌నగర్‌లలో నాలుగేసి చొప్పున సీట్లు పెరిగాయి. మొత్తం 16 ఎండీ కోర్సుల్లో ఈ సీట్ల పెంపు జరిగింది. ముఖ్యంగా ఆర్థోపెడిక్స్‌లో 16, పీడియాట్రిక్స్‌లో 14, అనస్థీషియాలో 12, గైనకాలజీలో 10 సీట్లు పెరిగాయి. ఉస్మానియా ఆసుపత్రిలో కొత్తగా ఎండీ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 4 సీట్లకు అనుమతి లభించింది.

రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను బలోపేతం చేసేందుకు మరిన్ని చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా, ఈ ఏడాది మరో 50 డీఎన్‌బీ (డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్) పీజీ సీట్లను ఏర్పాటు చేయడానికి కసరత్తు ప్రారంభించింది. భద్రాచలం, గజ్వేల్, కింగ్‌కోఠి, మిర్యాలగూడ, పెద్దపల్లి ఏరియా ఆసుపత్రుల్లో రేడియాలజీ, జనరల్ మెడిసిన్ వంటి కీలక విభాగాల్లో ఈ సీట్లను తీసుకురావాలని వైద్య ఆరోగ్య శాఖ భావిస్తోంది. ఇదే క్రమంలో, వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ)లో సూపర్ స్పెషాలిటీ (డీఎం) సీట్ల పెంపునకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ఎన్ఎంసీకి పంపినట్లు తెలిసింది. వీటికి త్వరలోనే అనుమతి లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరతను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని ప్రభుత్వం యోచిస్తోంది.

# గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్..

(మొదటి పేజి తరువాయి)
ప్రసంగించిన ఆయన, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఒక సెమీకండక్టర్ వేఫర్‌ను చేతిలోకి తీసుకుని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రపంచంలోని మొత్తం గ్లోబల్ చిప్ డిజైన్ ఇంజనీర్లలో ఇప్పటికే 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారు. ఇది మనకు ఒక ప్రత్యేకమైన బలాన్ని ఇచ్చింది. గతంలో 5 లేదా 7 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేసేవాళ్ళం. కానీ ఇప్పుడు అత్యంత చిన్నవి, సంక్లిష్టమైనవి అయిన 2 నానోమీటర్ల చిప్‌లను ఇక్కడే డిజైన్ చేస్తున్నాం" అని వివరించారు. చిప్ తయారీ అనేది ఎంత క్లిష్టమైన ప్రక్రియో ఆయన సులభంగా పోల్చి చెప్పారు. "ఒక చిన్న వేఫర్‌పై ఒక పూర్తి నగరాన్ని నిర్మించడం లాంటిది ఈ ప్రక్రియ. దానికి దాని సొంత ప్లంబింగ్, హీటింగ్, ఎలక్ట్రికల్ నెట్‌వర్క్, సర్క్యూట్‌లు అన్నీ ఉంటాయి. చిప్‌లోని సర్క్యూట్‌లు మానవ వెంట్రుక కంటే 10,000 రెట్లు చిన్నవిగా ఉంటాయి" అని తెలిపారు. చిప్ తయారీ పరిశ్రమలో ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతే 200 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఒకరు తనతో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.
అదేవిధంగా, డేటా సార్వభౌమాధికారం ప్రాముఖ్యతను వైష్ణవ్ నొక్కిచెప్పారు. "డేటాయే కొత్త ఆయిల్. డేటా సెంటర్లు కొత్త రిఫైనరీలు. నేటి ఆర్థిక వ్యవస్థలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ఆర్థికశక్తిపై మనకే నియంత్రణ ఉండాలి. మన దేశంలోని ప్రతిభావంతులకు ఇక్కడే అవకాశాలు లభించేలా చూడాలి" అని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి సంబంధించిన డేటా భౌగోళికంగా దేశ సరిహద్దుల్లోపలే ఉండాలని ఆయన గట్టిగా చెప్పారు. డిజిటల్ క్రెడిట్, వేగవంతమైన మొబైల్ డేటా, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎమ్) వంటివి భారతదేశ డిజిటల్ వృద్ధి ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అశ్విని వైష్ణవ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# బిసి బంద్ విజయవంతం

(మొదటి పేజి తరువాయి)
ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్
నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

న్యూఢిల్లీ,అక్టోబర్18
ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది
దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగులపై చర్యలు

సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సంద ర్భంగా సీఎం మాట్లాడుతూ...శ్రీకాంతాచారి, వేణుగోపా ల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలం గాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొ న్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్లు పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదన్నారు. తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. అలాంటి ప్రయోగం రైతులకు చెబితే రైతులంతా బాగుపడేవారు కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణం. రూ.3కోట్లు తీసుకుని గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు. రాజకీయ చౌకబారు విమర్శలు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు చాలా ఆవేదన కలిగింది. గతంలో ఎన్నడూ జరగని కులగణన.. కాంగ్రెస్ పోరాటం వల్లే త్వరలో సాధ్యం కానుందని రేవంత్‌రెడ్డి అన్నారు. అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే

# ఏపీ అభివృద్ధి అజెండాగా..
# మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన

(మొదటి పేజి తరువాయి)
ఆంధ్రప్రదేశ్‌లో మానవ వనరులు, సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం, తమ 'స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్'లో పాల్గొనాల్సిందిగా మంత్రి లోకేశ్ ను ఆహ్వానించింది. ఈ మేరకు ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవలే ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ ప్రధానంగా రెండు కీలక అంశాలపై దృష్టి సారించనున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ నగరాల్లో రోడ్ షోలు నిర్వహించనున్నారు. దీంతోపాటు అక్కడి ప్రముఖ విశ్వవిద్యాలయాలను సందర్శించి, అధునాతన విద్యావిధానాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణపై అధ్యయనం చేయనున్నారు. పర్యటనలో భాగంగా లోకేశ్ ఆస్ట్రేలియాలోని పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో సమావేశమవుతారు. స్కిల్స్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్, ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంతివోంగ్, విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్ వంటి ప్రముఖులతో భేటీ కానున్నారు. అలాగే, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా, ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరిస్తారు. వీటితో పాటు యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, గ్రిఫిత్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వంటి ప్రముఖ విద్యాసంస్థలను సందర్శిస్తారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ఈ పర్యటనలో దృష్టి సారించనున్నారు. ఏపీలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై అక్కడి ప్రముఖ ఆర్కిటెక్ట్‌లతో చర్చలు జరపడంతో పాటు మెల్‌బోర్న్, విక్టోరియా క్రికెట్ మైదానాలను పరిశీలిస్తారు. ఈ నెల 19న సిడ్నీలో జరిగే తెలుగు ప్రవాసుల సమావేశంలో కూడా ఆయన పాల్గొంటారు. 24వ తేదీ రాత్రికి తన పర్యటన ముగించుకుని, 25న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

## అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన

**హైదరాబాద్,అక్టోబర్ 18:** సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్ధతిలోనే పోతామంటే కుదరదని అన్నారు. అధికారులు అలస త్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధి కారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వ యంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించు కొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.

# భగ్గుమన్న పాక్-ఆఫ్ఘన్

(మొదటి పేజి తరువాయి)
పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాద సంస్థతో కలిసి తమ దేశంపై కుట్ర పన్నుతోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పాకిస్థాన్‌లో నివసిస్తున్న ఆఫ్ఘన్లందరూ తక్షణమే తమ స్వదేశానికి తిరిగి వెళ్లాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు ఖవాజా ఆసిఫ్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ... "ఒకప్పుడు మా ఆశ్రయంలో తలదాచుకున్న కాబూల్ పాలకులు, ఇప్పుడు భారత్ ఒడిలో కూర్చుని మాపై కుట్ర చేస్తున్నారు. ఇకపై శాంతి చర్చలు, విజ్ఞప్తులు ఉండవు. ఉగ్రవాదం ఎక్కడి నుంచి పుట్టుకొచ్చినా, వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. ఇటీవల తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ భారత్‌లో ఆరు రోజుల పాటు పర్యటించిన నేపథ్యంలో పాక్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇరు దేశాల మధ్య 48 గంటల కాల్పుల విరమణ ముగిసిన వెంటనే పాక్ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరు దేశాల ప్రతినిధులు ఖతార్‌లోని దోహాలో సమావేశం కానున్న నేపథ్యంలో కాల్పుల విరమణను పొడిగించినట్లు తెలుస్తోంది.

# ఎపి ఉద్యోగులకు దీపావళి కానుక

(మొదటి పేజి తరువాయి)
పోలీసులకు ఈఎల్.. ఒక ఇన్‌స్టాల్ మెంట్ ఇస్తాం. 60 రోజుల్లోపు ఉద్యోగుల మెడిక్లెయిమ్ సిస్టమ్ స్ట్రీమ్‌లైన్ చేస్తాం. ఆర్టీసీ ఉద్యోగులకు ఒక ప్రమోషన్ పెండింగ్‌లో ఉంది.. అది కూడా క్లియర్ చేస్తాం అని సీఎం తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన భాగస్వామ్యులు అని, అందుకే వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించే ప్రయత్నంచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అనేక స్ట్రక్చరల్ చేంజెస్ వచ్చాయి.. కొన్నింటిని సరిదిద్దే సమయంలో ప్రభుత్వం మారడంతో సమస్యలు ఎక్కడివి అక్కడే ఉండిపోయాయి.. మొత్తం 7 వేల కోట్ల రూపాయల డిఎ పెండింగ్ లో ఉంది.. సరెండర్ లీవ్ కు రూ. 830 కోట్లు బకాయిలు ఉన్నాయి.. గత ప్రభుత్వ హయంలో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి 15 నెలలు పట్టింది.. ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు రాష్ట్ర అభివృద్ధి లో ప్రధాన భాగస్వాములు.. ఉద్యోగులు ఎక్కువ వచ్చారు ఆదాయం తగ్గింది.. ఉద్యోగులకు రూ. 34 వేల కోట్లు బకాయిలు ఉన్నాయి.. 4 డీఏలు పెండింగ్ ఉన్నాయి.. రూ. 7000 కోట్ల రూపాయలు డీఏ బకాయిలు వచ్చాయి.. రాష్ట్రాలు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెంచి ఆదాయాలు పెంచుకుంటే మన వద్ద రివర్స్ అయ్యింది.. ఎక్సైజ్ లో భవిష్యత్తు ఆదాయంపైనా అప్పు తెచ్చారు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ క్రమంలో నాలుగు పెండింగ్ డీఏలకు గాను ఒక డీఏను ఇవ్వడానికి ఒప్పుకుంది. నవంబర్ 1 నుంచి ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం.. దీని కోసం ప్రతి నెలా రూ.160 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. అలాగే, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ ను 180 రోజులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. రిటైర్ అయ్యేలోపు ఎప్పుడైనా ఈ చైల్డ్ కేర్ లీవ్ తీసుకునే అవకాశం కల్పించారు. అయితే, మొత్తం ఉద్యోగులకు కలిసి రాష్ట్ర రెవెన్యూలో 99.50 శాతం జీతభత్యాలకు పోతోంది అన్నారు. రూ. 51,200 కోట్లు ఉద్యోగుల జీతాలకు ఖర్చు చేయాల్సి వస్తుంది.. దాపరికం ఏమీ లేదు, ఎవరినీ పట్టించుకోని పరిస్థితి లేదు.. దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఈ ఏడాది రూ. 51, 400 కోట్లు రాష్ట్ర ఆదాయం అయితే రూ. 51, 200 కోట్లు జీతాల రూపేణా ఇచ్చామన్నారు. మన రాష్ట్రంలో 99 శాతం రెవెన్యూ ఊఖీ కే వెళ్తుందన్నారు. రాష్ట్రాల రెవెన్యూలో కేరళ 68 శాతం, తెలంగాణ 38 శాతం, తమిళనాడు 42, కర్ణాటక 38 శాతం జీతభత్యాలకు ఇస్తోంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# భారత్-పాక్ సరిహద్దుల్లో బండి సంజయ్ పర్యటన..

(మొదటి పేజి తరువాయి)
నాలుగు లక్షల మందికి పైగా ప్రజలు నష్టపోయారు. బీఎస్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వరదల వలన తీవ్రంగా నష్టపోయిన గురుదాస్‌పూర్ జిల్లాలో పర్యటించిన అనంతరం బండి సంజయ్ ఈ విషయమై 'ఎక్స్' వేదికగా స్పందించారు.

# తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతాం

**హైదరాబాద్ అక్టోబర్ 18:** తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీల బంద్‌కు మద్దతుగా ఆటోలతో ర్యాలీగా బయల్దేరి హైదరాబాద్ లోని ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాట్లాడారు. గంటపాటు ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని.. రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీలు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. యూనైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు.బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదని కవిత విమర్శించారు. ఈ కారణంగానే బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పులు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రూల్స్ ప్రకారం జనగణన నిర్వహించలేదని చెప్పారు. జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని.. అందుకే కోర్టు జీవో ను కొట్టేసిందని అన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీ లకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇప్పటి కిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏము ంది? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, తమిళనాడు లో 5 ఏళ్ల వరకు ఎన్నికలు జరగలేదని.. బీసీలకు రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెడుతోందని ఫైర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధిగా పనిచేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.

# బీసీబంద్ ఎఫెక్ట్ ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ రెట్టింపు ఛార్జీలు వసూలు

**హైదరాబాద్ అక్టోబర్ 18:** తెలంగాణ లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశం ఇంకా ఓ కొలిక్కి రాలేదు. న్యాయస్థానాలు దీన్ని వ్యతిరేకించాయి. పాత పద్ధతిలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చిన తెలంగాణ బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. రాష్ట్రంలోని అన్ని పార్టీలు బంద్‌లో పాల్గొన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. అత్యవసర సేవలు మినహా అన్ని రకాల సర్వీసులు నిలిచిపోయాయి. వ్యాపారులు స్వచ్ఛంగా షాపులు మూసి వేసి.. బంద్‌లో పాల్గొన్నారు. అక్టోబర్18, శనివారం నాడు బీసీ జేఏసీ తలపెట్టిన బంద్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. హైదరాబాద్ నగరంతో పాటు అన్ని జిల్లాల్లో ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. బంద్ నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయి.. డిపోలకే పరిమితం అయ్యాయి. రాజధాని హైదరాబాద్ నగరంలో కూడా వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బంద్ లో పాల్గొన్నారు.ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులు, ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక



ఇదే అదునుగా ప్రైవేట్ క్యాబ్ డ్రైవర్లు, ఆటోలు ప్రయాణికులను దోచుకుంటున్నారు. మిగతా రోజులతో పోలిస్తే.. నేడు డబుల్ ఛార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్నారు. ప్రైవేటు ఉద్యోగులు, ఎమర్జెన్సీ విభాగాల్లో పని చేసే సిబ్బంది.. విధులకు హాజరవ్వడం కోసం ప్రైవేటు ట్రావెల్స్‌ని ఆశ్రయిస్తే.. వారు డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు.సాధారణ రోజుల్లో ఉప్పల్ నుంచి హన్మకొండకు రూ.300 టికెట్ కాగా.. నేటి బంద్ కారణంగా.. ప్రయాణికుల వద్ద నుంచి నాలుగు వందల రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. అంటే రూ.700లు తీసుకుంటున్నారు. ఎల్బీ నగర్ నుంచి సూర్యాపేటకు మామూలు రోజుల్లో రూ.200 కాగా ప్రస్తుతం రూ.800 డిమాండ్ చేస్తున్నారు క్యాబ్ డ్రైవర్లు. ఇక హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లాలంటే.. ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు.సోమవారం దీపావళి పండుగ.. దానికి ముందు ఆదివారం, నేడు శనివారం బంద్ కారణంగా వరుసగా మూడు రోజులు సెలవులు కలసి రావడంతో.. చాలా మంది సొంతూళ్లకు ప్రయాణం అయ్యారు. కానీ బంద్ కారణంగా బస్సులు ఎక్కడిక్కడే నిలిచిపోయాయి. దీంతో, సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక ఇదే అదనుగా ప్రైవేట్ ట్రావెల్స్ రెట్టింపు ఛార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్నాయి

# రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేయడం దారుణం

**హైదరాబాద్ అక్టోబర్ 18:** తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతోందని బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బస్ భవన్‌కు బయలుదేరే ముందు తెలంగాణ భవన్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పెద్ద డ్రామా ఆడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. హైకోర్టు ఇచ్చిన స్టేతో బీసీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి బట్టబయలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో




బీసీలను మభ్యపెట్టారని చూశారని.. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో వారిని మోసం చేయడం దారుణమని పేర్కొన్నారు. చెల్లని జీవోలను, ఆర్డినెన్సును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించే నాథుడే కరువయ్యాడని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాయని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని ఫైర్ అయ్యారు.మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. 'బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ పాల్గొంటున్నాయి. మొక్కుబడిగా బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ భాగస్వామ్యం కావొద్దు. బీసీలకు రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయి. బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ తగ్గవద్దు' అని హెచ్చరించారు.

# బీసీ రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేద్దాం

**హైదరాబాద్ అక్టోబర్ 18:** తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుం దని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రా బాద్ లో బీసీల బంద్ లో ఈటల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ (బీసీ బంద్)' లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు.బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండి పడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమీషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని విమర్శించారు.ఈ ప్రభుత్వం కూడా




పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది %బాదీజ% మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లోనూ వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# భారీ శుభవార్త చెప్పిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని పంచాయతీ కార్యదర్శులు తమ చిరకాల సమస్యల పరిష్కారం కోసం ప్రజాభవన్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో సమావేశమయ్యారు. తెలంగాణ పంచాయత్ సెక్రటరీస్ ఫెడరే షన్ ప్రతినిధులు మంత్రికి తమ డిమాండ్లను విన్నవిం చారు.దశాబ్ద కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న తమ సమస్య లపై మంత్రి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా.. గతంలో తమకు రూ. 104 కోట్ల బిల్లులు విడుదల చేయించడం, డిప్యూటే షన్లకు అనుమతి ఇవ్వడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్న ందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ కాలం గణన, వారికి ప్రొబేషన్ డిక్లరేషన్ ఇవ్వడం, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి, అందులో ఉన్న లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరణ చేయాలని కోరారు.తెలంగాణ పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యల పరిష్కారం కోసం మంత్రి సీతక్కను కలిశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ (%=వస్త్రబశ్రీఖతీఅఓఘఅశీఅ%), ప్రొబేషన్ డిక్లరేషన్, ఔట్‌సోర్సింగ్ విధానం రద్దు, సమ్మె కాలాన్ని సర్వీస్‌గా పరిగణించడం వంటి డిమాండ్లను వినతిపత్రంలో సమర్పించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క, న్యాయమైన



పరిష్కారం చూపుతామని, త్వరలోనే ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని.. సంబంధిత అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన 98 మంది అభ్యర్థులను తక్షణమే విధుల్లోకి తీసుకోవడం, గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన 16 రోజుల సమ్మె కాలాన్ని సర్వీస్‌గా పరిగణించడం, వైద్య బిల్లుల త్వరిత క్లియరెన్స్, అలాగే జీవిత భాగస్వామి మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్‌లకు అంగీకారం తెలపడం, మాజీ సైనికుల వేతనాల నిర్ణయం వంటి అంశాలను కూడా వారు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏ. శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర కోశాధికారి ఎం. శశిధర్, రాష్ట్ర నాయకులు ఎం. హరికృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. శివకుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సాపాటి పాండుతో పాటు ఇతర కీలక నేతలు పాల్గొని.. వినతి పత్రాన్ని సమర్పించారు.మంత్రి సానుకూల స్పందన.పంచాయతీ కార్యదర్శులు చేసిన వినతికి మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. న్యాయమైన పరిష్కారాన్ని చూపించడానికి ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఆమె హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజనను ఆదేశించిన మంత్రి.. వివరించిన అంశాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలోనే పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించి, అన్ని అంశాలపై ఒక ఖచ్చితమైన నిర్ణయాన్ని తీసుకుంటామని సీతక్క తెలిపారు. సానుకూలత వ్యక్తం చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యదర్శులు శాలువాతో ఆమెను గౌరవించారు.

# కానిస్టేబుల్ హత్యపై డీజీపీ కీలక ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబర్ 18:** నిజామాబాద్ కానిస్టేబుల్ ఇ.ప్రమోద్ హత్యపై తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సీరియస్ అయ్యారు. నిజామాబాద్ సీసీఎస్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రమోద్ హత్యపై దర్యాప్తు వేగవంతం చేయాలని డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ప్రమోద్ మరణం పట్ల డీజీపీ విచారం వ్యక్తం చేశారు. వాహనాల దొంగతనాలను, చైన్ స్నాచింగ్ నేరాలను చేస్తున్న నిందితుడు షేక్ రియాద్‌ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకొస్తున్న కానిస్టేబుల్ ప్రమోద్‌ను రియాద్ కత్తితో పొడిచి హత్య చేశాడు. తీవ్రంగా గాయపడిన ప్రమోద్ అక్కడికక్కడ మృతి చెందాడు. హత్య అనంతరం నిందితుడు రియాద్ పరారయ్యాడు.వెంటనే అప్రమత్తమైన పోలీసులు నిందితుడు షేక్ రియాద్ కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. రియాద్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌కు డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితులను పర్యవేక్షించాలని మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డికి డీజీపీ సూచించారు. మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించాలని, వారికి అవసరమైన సహాయం అందించాలని డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశించారు.




# బీసీ బంద్‌లో కిందపడిపోయిన వి.హనుమంతరావు

**హైదరాబాద్:** అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతల బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ. ర్యాలీగా ముందుకు సాగారు.ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# వెట్టి చాకిరీ నుంచి 14 మందికి విముక్తి



**నాగర్‌కర్నూలు, అక్టోబర్ 18:** జిల్లాలోని అమరగిరిలోని కృష్ణానదిలో వెట్టిచాకిరి చేస్తున్న 14 మంది వలస కార్మికులకు విముక్తి కలిగింది. నేషనల్ ఆదివాసీ సాలిడారిటీ కౌన్సిల్, మానవ అక్రమ రవాణా సంస్థ, కొల్లాపూర్ పోలీసులు మూకుమ్మడిగా దాడులు నిర్వహించారు. ఒరిస్సా, ఏపీ రాష్ట్రాలకు చెందిన 14 మంది లేబర్లను గుర్తించి వారిని స్వస్థలాలకు పంపేందుకు పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. సరిగ్గా భోజనం పెట్టకుండా తిడుతూ, కొట్టి పనిచేయిస్తున్నారని, చెరువులో చేపలు పట్టడం అని తీసుకువచ్చి నదిలో పట్టిస్తున్నారని కార్మికులు వాపోయారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన అధికారులకు కార్మికులు కృతజ్ఞతలు ెలిపారు.ఈ వ్యవహారంపై అధికారులు మీడియాతో మాట్లాడుతూ... అమరగిరిలోని కృష్ణానదిలో ఆంధ్ర, ఓరిస్సా నుంచి లేబర్లను తీసుకొచ్చి నిర్భంధిచారని డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీకి చెందిన మెజిస్ట్రేట్‌కు ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారని చెప్పారు. మెజిస్ట్రేట్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఒరిస్సాకు చెందిన 11 మంది కార్మికులు, విశాఖకు చెందిన ముగ్గురు కార్మికులను వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించామని తెలిపారు. కార్మికులను వారి స్వగ్రామాలకు పంపేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విచారణ అనంతరం కార్మికులను బలవంతంగా తీసుకువచ్చినట్లు నిర్ధారణ అయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.కార్మికుల మాటల్లో.చెరువులో చేపలు పట్టాలని తీసుకువచ్చారని ఇబ్బందులకు గురిచేసినట్లు కార్మికులు తెలిపారు. వేరే పని ఇస్తామని నమ్మబలికి ఇక్కడకు తీసుకువచ్చి వెట్టి చాకిరీ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేయకపోతే తిట్టేవారని, హింసించే వారిన కార్మికులు వాపోయారు

# ఆదివాసీ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై జనం బాట




**హనుమకొండ రస్తా :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదివాసీల ప్రత్యేక చట్టాలను , హక్కులను, జీవోలను ఉల్లంఘిస్తున్నారని తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధక్షుడు లోకిని రాజు మండిపడ్డారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆదివాసీ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరిగిన బీసీ జనాభా ప్రతిపాదిక మీద 42 శాతం రిజర్వేషన్ సాధనకు , కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు పోరాటం చేసేందుకు కార్యాచరణను రూపొందిచామని వెల్లడించారు.ఈనెల 25న నిజామాబాద్ జిల్లా నుంచి మొదలుకొని తెలంగాణ 33 జిల్లాల్లో జాగృతి జనంబాట నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో కురుసాంగి వేణు, జాగృతి ఆటో యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కేతిరి సంతోష్‌కుమార్, లోకిని సమ్మయ్య, ఓని సదానందం, బూనాద్రి రంజిత్, పాలకుర్తి నారాయణ, విజేందర్, రఘు, దేవేంద్రనాయక్, రాజేందర్, సురేందర్ పాల్గొన్నారు.

ఆదివారం
అక్టోబర్ 19, 2025
DD9 వార్త
తెలుగు దినపత్రిక



# మోదీ వికసిత్ భారత్, చంద్రబాబు విజన్ ఆంధ్రతో మంచి ఫలితాలు



**అమరావతి:** కేఎల్ విశ్వవిద్యాలయం నుంచి మూడు శాటిలైట్లు లాంచ్ కావడం ఆనందంగా ఉందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. యూనివర్సిటీ విద్యార్థుల నైపుణ్యం. సృజనాత్మకత ఎలాంటిదో శాటిలైట్లు తెలియజేస్తా యని తెలిపారు. విద్యార్థులు రెండేళ్ల క్రితమే.. కేఎల్శాట్ 1 లాంచ్ చేశారని గుర్తు చేశారు. (శనివారం) లాంచ్ చేసిన కాన్శాట్, ఇస్రో సహకారంతో లాంచ్ అయిందని పేర్కొన్నారు.కేఎల్ యూనివర్సిటీ నుంచి లాంచ్ అవుతున్న శాటిలైట్లు వాతావరణం, ఓజోన్ పొర, హెల్త్ ఇలా వివిధ అంశాలకు సంబంధించి డేటా అందిస్తాయని భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్, సీఎం చంద్రబాబు విజన్ ఆంధ్ర.. కలిసి మంచి ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి కళాశాల ప్రయోగశాలగా మరాల్సిన అవసరం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కాలేజీ, యూనివర్సిటీలో ప్రయోగాలు జరగాలని సూచించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికి తీయాలన్నారు. భారత్ టెక్నాలజీలో అనేక దేశాలతో పోటీ పడుతోందని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు.

# హెూంమంత్రి పేరుతో బురిడీ మోసపోయిన శ్రీవారి భక్తులు




**తిరుమల, అక్టోబర్ 18:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఆ శ్రీనివాసుడిని కనులారా వీక్షించి పునీతులవుతుంటారు భక్తులు. ఏడాదిలో ఒక్కసారన్నా తిరుమలకు రావాలని తపించిపోతుంటారు. అయితే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల పట్ల కొందరు మోసపూరితంగా వ్యవహరిస్తుంటారు. శ్రీవారి దర్శనం టికెట్లు ఇస్తామని.. దగ్గరుండి శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తామంటూ భక్తులను నమ్మబలుకుతారు. వీరి మాయమాటలు నమ్మిన కొందరు భక్తులు త్వరగా శ్రీవారి దర్శనం అవుతుందని భావించి వారికి డబ్బులు ఇస్తుంటారు. తీరా తిరుమలకు వెళ్లాక సదరు వ్యక్తి మోహం చాటేయడంతో తాము మోసపోయినట్లు గుర్తించి లబోదిబోమంటుంటారు. ఇప్పుడు తాజాగా ఇలాంటి ఘటనే తిరుమలలో చోటు చేసుకుంది. శ్రీవారి సేవా టికెట్ల పేరుతో మోసానికి పాల్పడ్డాడు దళారి.శ్రీవారి సేవా టిక్కెట్లు ఏర్పాటు చేస్తామని ఓ దళారీ భక్తులను మోసం చేశాడు. ఏకంగా హెూంమంత్రి, టీటీడీ ఉద్యోగుల పేరు చెప్పి భక్తులను బురిడీ కొట్టించాడు దళారి అశోక్. ఇతడి మాటలు నమ్మిన భక్తులు బాగానే సమర్పించారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా భక్తుల నుంచి దాదాపు 4 లక్షల 10వేల రూపాయలు వరకు వసూలు చేశాడు దళారీ. అయితే డబ్బులు తీసుకున్న వెంటనే ఫోన్ ఆఫ్ చేసి దళారీ పరారయ్యాడు. అయితే దళారీ చేతిలో మోసపోయమని గ్రహించిన తెలంగాణకు చెందిన బజ్రంగ్ అమన్ గోయల్.. విజిలెన్స్ వింగ్ను ఆశ్రయించాడు. దళారీ మోసం గురించి ఈ మెయిల్ ద్వారా టీటీడీ విజిలెన్స్ వింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు భక్తుడు. విజిలెన్స్ వింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి దళారీల పట్ల శ్రీవారి భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు.

# బీజేపీకి ఒక మతాన్ని అంటకట్టడం కరెక్ట్ కాదు: పి.వి.ఎన్.మాధవ్




**అమరావతి, అక్టోబర్ 18:** బీజేపీ పార్టీకి ఒక మతాన్ని అంటకట్టడం కరెక్ట్ కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. తిరుపతి పట్టణంలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనమనేది బీజేపీ నినాదమని స్పష్టం చేశారు. లోకాకళ్యాణార్థ%శీ%..అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం దేశవ్యాప్తంగా యాగాలు నిర్వహిస్తామని చెప్పారు. వివక్ష గురవుతున్న సమాజంలో వారి గుర్తింపు, గౌరవాన్ని పెంచుతామని చెప్పారు.క్షురకులు అంటే సమాజంలో చిన్నచూపు ఉందని.. నాయిబ్రాహ్మణులు బలహీనులు కాదు, బలవంతులని తెలియచెప్పడమే బీజేపీ ఉద్దేశ్యమని తెలిపారు సంజీవిని, స్వరం కార్యక్రమాన్ని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ప్రకటించారు. నాయిబ్రాహ్మణులకు నాదస్వరం, ధన్వంతరి ఆయుర్వేదం రెండూ తెలుసు అని వ్యాఖ్యానించారు.

# ఉద్యోగ సంఘాలతో సర్కార్ కీలక చర్చలు




**అమరావతి, అక్టోబర్ 18:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఆదేశాలతో ఉద్యోగ సంఘాలతో మంత్రి వర్గ ఉపసంఘం (శనివారం) సమావేశమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రుల స్థాయిలో తొలిసారి సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్.. ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపనున్నారు. ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు, ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యాసాగర్, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. దీపావళికి ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త సర్కారు నుంచి ఆశిస్తున్నామని ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపటాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. నాలుగు డీఏలు చెల్లించాలని కోరతామని.. అవి ఈరోజు కాకపోయినా దశల వారీగా అయినా చెల్లించాల్సిందే అని స్పష్టం చేశారు. 12వ పీఆర్సీ కమిషన్ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఇచ్చే హెల్త్ కార్డులు ఆసుపత్రుల్లో సక్రమ అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై నేటి ఓ రూట్ మ్యాప్ వస్తుందని ఆశిస్తున్నామని ఉద్యోగ సంఘాల నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైసీపీవి అన్నీ కలలే త్వరలోనే వాస్తవాలు బయటకు




**విజయవాడ, అక్టోబర్ 18:** సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథిఅన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండపడ్డారు. గత ఐదేళ్లు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని. ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామ న్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడుతు న్నాయని. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని. అది కూటమి ప్రభుత్వ నిష్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు.కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు. యాప్ ద్వారా హెూలో గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్పటం హాస్యాస్పదమంటూ ఎద్దేవా చేశారు. డిజిటల్ పేమెంట్స్ కే ఎక్కువ ప్రాధాన్యత అని తేల్చిచెప్పారు. ప్రభుత్వ అధికారులతో తాము మద్యం అమ్మడం లేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకు లిక్కర్ను అన్ని నియోజకవర్గాల్లో అందిస్తున్నామని అన్నారు. బార్లలో 15 శాతం ఎక్కువ ట్యాక్స్తో లిక్కర్ అమ్మే దానిపై కమిటీ వేయనున్నట్లు తెలిపారు.పీపీపీ విధానంపై వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో మాట్లాడేవారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కుంభకోణాలు లేకుండా పాలన సాగుతోందన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. అధికారుల మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. చట్టపరంగా పని చేసే అధికారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వస్తామని కలలు కంటోందని ఎద్దేవా చేశారు. దళిత, బడుగు వర్గాల అధికారులే టార్గెట్గా వైసీపీ వ్యవహరి స్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ త్వరలో కల్తీ మద్యంపై వాస్తవాలుబహిర్గతం చేస్తుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

# నిధుల కొరత వాస్తవమే అయినప్పటికీ: మంత్రి నారాయణ




**విజయవాడ, అక్టోబర్ 18:** నగరంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనటం జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని 2014లో సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. పీఎం మోదీ ఏ నిబంధనలు అయితే పెట్టారో అవే స్వచ్ఛాంధ్రలో ఉన్నాయని తెలిపారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉంటుందని.. ప్రతి నెల ఒక థీమ్తో ముందుకు వెళు న్నామన్నారు. కాలుష్య నివారణ , సోలార్, గ్రీన్ ఎనర్జీ, సూర్య ఘర్ వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. సూర్య ఘర్లో ప్రతి ఒక్కరికి సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టీలకు పూర్తి స్థాయిలో సబ్సీడీ అందిస్తు న్నామని తెలిపారు. డ్రైనేజ్ వాటర్ను కాల్వలోకి మళ్ళించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 2014, 2019 లో అనేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని.. కానీ 2019, 2024 మధ్య స్వచ్ఛాంధ్రను పక్కన పెట్టారని మండిపడ్డారు. మళ్ళీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత తిరిగి స్వచ్ఛాంధ్రను పట్టాలు ఎక్కించడం జరిగిందన్నారు. మున్సిపలిటీలో లైట్స్, రోడ్డుపై దృష్టిపెట్టామని చెప్పారు. నిధుల కొరత ఉన్న మాట వాస్తవమని.. గత ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పులు ఉన్నందున కొంత ఇబ్బంది ఉందన్నారు. అన్నిం టినీ అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా పర్యటనకు మంత్రి లోకేష్



**అమరావతి, అక్టోబర్ 18:** ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఆరు రోజులపాటు ఆస్ట్రేలియాలో లోకేష్ పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం చేయనున్నారు మంత్రి. సీఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు మంత్రి లోకేష్ హాజరుకానున్నారు.కాగా..ఏపీకి భారీ పెట్టుబడులను తీసుకు రావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఇప్పటికే వివిధ దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆయా పర్యటనలు విజయవంతమై అనేక కీలక పెట్టుబడులను రాష్ట్రానికి తీసువచ్చారు. తాజాగా ఇప్పుడు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. (ఆదివారం) నుంచే ఈ పర్యటన కొనసాగనుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్లో పాల్గొనాలని లోకేష్కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే.మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో మంత్రి లోకేష్ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం ఈ మేరకు ఎస్వీపీలో భాగస్వామ్యం కావాలని ఆహ్వాన లేఖలో పేర్కొంది. ఈ క్రమంలో రేపటి నుంచి ఈనెల 24 వరకు ఆ దేశానికి వెళ్లి మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. మరోవైపు విశాఖ వేదికగా వచ్చే నెల (నవంబర్) 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగనుంది. ఈ సదస్సులో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సిడ్నీ, మెల్బోర్న్లలో మంత్రి లోకేష్ రోడ్ షోలను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

# విశాఖలో గూగుల్ పెట్టుబడులతో లక్ష ఉద్యోగాలనేది అవాస్తవం





**విశాఖపట్నం:** విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు మీద అధికార టీడీపీ, విపక్ష వైసీపీ మధ్య సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం జరుగుతోంది. కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో విశాఖలో గూగుల్ సంస్థ లక్షా 33 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని కూటమి శ్రేణులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి దిశగా ఇదో కీలకమైన, చరిత్రాత్మక ఒప్పందంగా అభివర్ణిస్తున్నారు. గూగుల్ ఏఐ హబ్ ద్వారా విశాఖ ఏఐ సిటీగా రూపాంతరం చెందుతుందంటున్నారు. విశాఖలో గూగుల్ పెట్టుబడుల ద్వారా మరిన్ని సంస్థలు వైజాగ్ వైపు దృష్టి సారిస్తాయంటున్నారు.అయితే వైసీపీ మాత్రం ఇదంతా కేవలం ప్రచారం మాత్రమేనంటోంది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వలన భారీగా ఉద్యోగాలు రావని చెప్తోంది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వలన వచ్చే ఉద్యోగాలు తక్కువేనని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వంటి నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇన్ని కొన్ని ఉద్యోగాల కోసం ఏపీ ప్రభుత్వం.. గూగుల్ సంస్థకు ఏకంగా రూ.22 వేలకోట్లు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తోందని ఆరోపిస్తున్నా రు.ఈ క్రమంలోనే బీజేపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు విశాఖలో గూగుల్ పెట్టుబడులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వలన లక్షా 80 వేల ఉద్యోగాలు వస్తాయనే మాట అవాస్తమని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడిన విష్ణు కుమార్ రాజు.. గూగుల్ ద్వారా ఎన్ని ఉద్యోగాలు వస్తాయని చాలా మందికి అనుమానాలు ఉన్నాయన్నారు, డేటా సెంటర్ అంటే కాల్ సెంటర్ కాదని అన్నారు. సమాచారాన్ని స్టోర్ చేస్తుందని తెలిపారు. గూగుల్ సంస్థలో1.80 లక్షల ఉద్యోగాలు వస్తాయనేది సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ప్రత్యక్షంగా అన్ని ఉద్యోగాలు రావన్నారు. డేటా సెంటర్ వలన ఎక్కువ ఉద్యోగాలు రావన్న విష్ణుకుమార్ రాజు. అయితే ఇక్కడ ఉద్యోగాలు సమస్య కాదని చెప్పుకొచ్చారు. దీంతో విష్ణు కుమార్ రాజు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరిం చుకున్నాయి.ఉచిత బస్సు ప్రయాణంపై విష్ణు కుమార్ రాజు కీలక వ్యాఖ్యలమరోవైపు ఏపీ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ఆగస్ట్ 15 నుంచి అమలవుతోంది. గుర్తింపు కార్డులు చూపించి మహిళలు ఐదు రకాల బస్సులలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని పొందుతున్నారు. అయితే ఉచిత బస్సు పథకంపైనా విష్ణు కుమార్ రాజు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉచిత బస్సు పథకంతో ప్రయాణంలో మహిళల డామినేషన్ ఎక్కువైందని అభిప్రాయపడ్డారు.బస్సులో టికెట్ ఉన్న మగవాళ్లను కూడా మహిళలు బస్ నుంచి దించేస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని ఆర్టీసీ యూనియన్ నాయకులే చెప్తున్నారన్న విష్ణు కుమార్ రాజు.. మగవాళ్లు ఇబ్బంది పడుతున్నారని అభిప్రాయపడ్డారు. సూపర్ సిక్స్ పథకాల అమల్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని విష్ణు కుమార్ రాజు అభిప్రాయపడ్డారు.

# ఏలూరు జిల్లా పోలీసుల నయా హిస్టరీ





**ఏలూరు బ్యూరో:** ఏలూరు జిల్లాలో 59 కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న సుమారు మూడున్నర టన్నుల గంజాయిని ధ్వంసం చేయటానికి సన్నద్ధమయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్ కు ఈ గంజాయిని తరలించారు.వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు జిల్లాలో 58 కేసులలో పోలీసులు స్వాధీనం చేసుకున్న 3403.753 కిలోల గంజాయి నీ పర్యావరణ అనుకూల పద్ధతిలో ధ్వంసం చేస్తున్నామని ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. ఏలూరు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిట ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో పట్టుకున్న గంజాయిను ధ్వంసం చేసే కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ఈగల్ ఐజీ రవి కృష్ణ, ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఈ ప్రక్రియను పర్యవేక్షించారు.సాధారణంగా గంజాయిని దహనంతో కాలుష్యం ఏర్పడుతుంది. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని గంజాయిని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్ లోని ప్రత్యేక , అధునాతన యంత్రాలలో దహనం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పద్ధతిలో దహనం చేయడంతో కాలుష్యం అతి తక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు, ఈ సందర్భంగా ఈగల్ ఐజీ రవి కృష్ణమాట్లాడుతూ, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై ఆంధ్రప్రదేశ్(పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపిందన్నారు. గంజాయిని ధ్వంసం చేసి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయదారు లకు గట్టి హెచ్చరిక పంపించామన్నారు.యువత ప్రజలు డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, లేని పక్షంలో చట్ట ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సాధారణంగా గంజాయిని దహనంతో కాలుష్యం ఏర్పడుతుంది. అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్ లోని ప్రత్యేక , అధునాతన యంత్రాలలో దహనం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పద్ధతిలో దహనం చేయడంతో కాలుష్యం అతి తక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు, ఈ సందర్భంగా ఈగల్ ఐజీ రవి కృష్ణమాట్లాడుతూ, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై ఆంధ్రప్రదేశ్(పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపిం దన్నారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్మాట్లాడుతూ, గంజాయి అక్రమ రవాణాపై పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, స్వాధీనం చేసుకున్న గంజాయిని చట్ట ప్రకారం, పారదర్శకంగా ధ్వంసం చేస్తున్నట్టు తెలిపారు..

# పాక్‌లో ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లో ఉంది



**లక్నో:** దాయాది దేశం పాకిస్థాంకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణుల రేంజ్‌లోనే ఉందని అన్నారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను ఆయన శనివారం నాడు సందర్శించారు. ఇక్కడ తొలివిడత తయారైన బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి ఆయన అప్పగించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన భారత సాయుధ బలగాలను రాజ్‌నాథ్ ప్రశంసించారు. అయితే ఇది కేవలం ట్రయిలర్ మాత్రమేనని అన్నారు. దేశంలోని క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశాలు తప్పించుకోలేవన్నారు.'విజయం ఇకపై మనకు చిన్న సంఘటన కాదని ఆపరేషన్ సిందూర్ నిరూపించింది. విజయం మన అలవాటుగా మారింది. మన శత్రువులు ఇకెంతమాత్రం బ్రహ్మోస్ నుంచి తప్పించుకోలేరనే ధీమా దేశ ప్రజల్లో కలిగింది. ఇప్పుడు పాక్‌లో అణువణువు బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది' అని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. బ్రహ్మోస్ కేవలం ఒక క్షిపణి మాత్రమే కాదని, దేశంలో పెరుగుతున్న స్వదేశీ సాంకేతికత, సామర్థ్యాలకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వేగం, కచ్చితత్వం, శక్తి ముప్పేటగా రూపొందిన ప్రపంచంలోనే ఉత్తమ క్షిపణి ఇదని అభివర్ణించారు. భారత సాయుధ బలగాలకు బ్రహ్మోస్ 'వెన్నెముక'గా మారింద న్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత రక్షణ అవసరాలను తీర్చే స్వావలంభనకు బ్రహ్మోస్ క్షిపణి ప్రతీకని అన్నారు. సొంత రక్షణ అవసరాలను మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మిత్ర దేశాల రక్షణావసరాలను తీర్చగలిగే సామర్థ్యాన్ని భారత్ సంతరించుకుందని చెప్పారు.

# సరైన సమయంలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తాం



**జమ్మూకశ్మీర్:** జమ్మూకశ్మీర్‌కు తగిన సమయంలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంత ప్రజలు లేవనెత్తిన డిమాండ్లకు మంచి పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, జమ్మూకశ్మీర్?పై కీలక వ్యాఖ్యలు చేశారు."ఆర్టికల్? 370 రద్దు తరువాత, ఉగ్రవాద ప్రభావిత జమ్మూకశ్మీర్? మంచి మలుపు తీసుకుంది. గత తొమ్మిది నెలల్లో ఒక్క స్థానిక వ్యక్తి కూడా ఉగ్రవాద గ్రూప్?లో చేరలేదు. 1990ల నుంచి వేర్పాటవాదం చెలరేగుతూ ఉన్న జమ్మూకశ్మీర్?లో చూసిన గుణాత్మక మార్పు ఇది. గతంలో పాకిస్థాన్ మన సరిహద్దుల్లోకి వారి ఉగ్రవాదులను పంపాల్సిన అవసరం లేదని భావించేది. పాక్ మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచి, మనకే వ్యతిరేకంగా పనిచేసేలా చేసేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. జమ్మూకశ్మీర్ ప్రజలు తాము భారతదేశం మొత్తానికి చెందిన వారమని, దేశం మొత్తం తమదని భావిస్తున్నారు. ఇప్పుడు జమ్మూకశ్మీర్?లో ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడింది. ఇప్పటికే పంచాయితీ, మున్సిపల్, శాసనసభ ఎన్నికలు కూడా జరిగాయి. రాజ్యసభ ఎన్నికలు కూడా కొంతకాలం తరువాత జరుగుతాయి."- అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రిప్రమాణ స్వీకారం చేసి ఏడాది గడిచినా రాష్ట్ర హోదా పునరుద్ధరించకపోవడంపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై కూడా అమిత్? షా స్పందించారు. "అతను (ఒమర్? అబ్దుల్లా) రాజకీయపరమైన ఒత్తిడి వల్ల అలా చెబుతుండవచ్చు. కానీ జమ్మూకశ్మీర్?కు రాష్ట్ర హోదా తగిన సమయంలో పునరుద్ధరించబడుతుంది. అది కూడా అతనితో చర్చల తర్వాతనే జరుగుతుంది" అని అమిత్ షా స్పష్టం చేశారు.కాస్త ఓపికగా ఉండండి!మరోవైపు లద్దాక్?లో ఇటీవల జరిగిన ఆందోళనల గురించి అమిత్ షా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం "లేహ్, కార్గిల్ కమిటీలతో చర్చలు" జరుపుతోందని అన్నారు. "ప్రజలు కాస్త ఓపికగా ఉండాలని మేము కోరుతున్నాం. వారి న్యాయమైన డిమాండ్లు అన్నింటికీ మంచి పరిష్కారం లభిస్తుంది" అని పేర్కొన్నారు. లద్దాక్ రాజకీయ, పౌర సమాజాలకు ప్రాతినిధ్యం వహించే లేహ్ అపెక్స్ బాడీ, కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్? సంయుక్త నాయకత్వంను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.వాంగ్ చుక్ పరిస్థితి ఏమిటికొందరు నిరసనకారులు లేహ్?లోని బీజేపీ కార్యాలయాన్ని తగలబెట్టడం, కొన్ని ఇతర ప్రభుత్వ భవనాలను ధ్వంసం చేయడం లాంటి పనులు చేశారు. వారిని సోనమ్ వాంగ్‌చుక్ రెచ్చగొట్టారని పేర్కొంటూ పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. దీని గురించి కేంద్ర హోంమంత్రిని ప్రశ్నించగా, "ప్రజల డిమాండ్ల గురించి నేను మాట్లాడగలను. కానీ వ్యక్తి గురించి మాట్లా డలేను. వాంగ్‌చుక్ కేసు ప్రస్తుతం కోర్టు ముందు ఉంది. ఆధారాల ఆధారంగా న్యాయ స్థానం తగిన నిర్ణయం తీసుకుంటుంది" అని అన్నారు. మావోయిస్టులను అంతం చేస్తాం!"గిరిజన ప్రాంతాలను బలవంతంగా అభివృద్ధికి దూరం చేయడం పాపం" అని అల్ట్రా-వామపక్ష భావజా లాన్ని అమిత్?షా దుయ్యబట్టారు. ప్రభుత్వం మావోయిస్టు తిరుగుబాటును కచ్చితంగా అణచివేస్తుందని స్పష్టం చేశారు. "ప్రధాని మోదీ అధికారంలో ఉన్న 11 ఏళ్లలో మేము కనీసం 600 మావోయిస్టు శిబిరాలను కూల్చేశాం. వాటి ఆర్థిక వనరులను నాశనం చేశాం. వారికి ఆయుధాలు చేరకుండా చేశాం. 2026 డిసెంబర్ 31 నాటికి మావోయిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తాం" అని అమిత్?షా పేర్కొన్నారుత్వరలోనే రాష్ట్ర హోదా వస్తుందని ఆశిస్తున్నా: ఒమర్ అబ్దులాజమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా తప్పక వస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆశాభావం వ్యక్తం చేశారు. "పార్లమెంట్?లో మూడు దశలు ఉన్నాయని చెప్పారు. డీలిమిటేషన్?, ఎన్నికలు, రాష్ట్ర హోదా. మొదటి రెండు పూర్తి అయ్యాయి. ఇక మూడోది కూడా జరుగుతుందని ఆశిస్తున్నాం. అయితే రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసం బీజేపీతో పొత్తు పెట్టుకోం. ఎందుకంటే ఇతరులు చేసిన తప్పులను నేను పునరావృతం చేయాలని అనుకోవడం లేదు" అని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

# అవినీతిపరులు బీజేపీలో చేరగానే వైట్ వాష్ ఎలా అవుతున్నారు



**తమిళనాడు :** కేంద్ర ప్రభుత్వంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ధ్వజమెత్తారు. అవినీతిపరులు బీజేపీలో చేరగానే కడిగిన ఆణిము త్యాల్లా వైట్ వాష్ ఎలా అవుతున్నారని ఆయన ప్రశ్నించారు. తమిళనాడు ఆర్థిక మంత్రి తంగం తెన్నరసుతో పాటు యావత్ దేశ ప్రజల మనసుల్లో ఇంకా చాలా ప్రశ్నలు మెదులుతున్నాయని స్టాలిన్ తెలిపారు. వాటిలో కొన్ని ప్రశ్నలను తాను ఇప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నానని చెప్పారు. బీజేపీ కూటమి అనే వాషింగ్ మెషీన్ అవినీతిపరులు, లంచగొండులను మరక లేని తెలుపు రంగులోకి ఎలా మారుస్తోందో చెప్పాలని మోదీ సర్కారును సీఎం నిలదీశారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టులు, చట్టాలకు హిందీ, సంస్కృత భాషల్లోనే పేర్లు పెట్టే అహంకార భావాన్ని ఎన్డీఏ ప్రభుత్వం ఎందుకు ప్రదర్శిస్తోందో క్లారిటీ ఇవ్వాలన్నారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా స్టాలిన్ ఒక పోస్ట్ పెట్టారు.తమిళనాడు ప్రాచీనతను ఎందుకు గుర్తించరు"కేంద్ర మంత్రులు దేశంలో మూఢనమ్మకాలను వ్యాపింపజేస్తూ పిల్లల ఆలోచనా శక్తికి అడ్డుకట్ట ఎందుకు వేస్తున్నారు సైన్సుకు వ్యతిరేకంగా ఆ మంత్రుల వ్యవహార శైలి ఉంది. విపక్షపాలిత రాష్ట్రాల్లో గవర్నర్ల ద్వారా భయాందోళనలను సృష్టించి రాజకీయ ప్రయోజనాన్ని పొందేందుకు కేంద్రం ఎందుకు యత్నిస్తోంది? ఇటీవలే బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎందుకు నిర్వహించారు ఓట్లను చోరీ చేసి బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకే ఎస్ఐఆర్‌ను నిర్వహించారా? తమిళనాడులోని కీలడి, శివగలై వంటి పలు ప్రాచీన పట్టణాల్లో 5,300 ఏళ్ల క్రితమే ఇనుప వస్తువులను వినియోగించిన సాక్ష్యాలతో కూడిన 'కీలడి నివేదిక'ను గుర్తించడానికి కేంద్రం ఎందుకు సిద్ధంగా లేదు? కీలడి నివేదికను తొక్కిపెట్టేందుకు కేంద్రం ఎందుకు యత్నిస్తోంది? ఈ ప్రశ్నలన్నింటికీ ప్రభుత్వం దగ్గర సమాధానాలు ఉన్నాయా? లేదంటే మునుపటిలాగే వాట్సాప్ యూనివర్సిటీ వేదికగా తప్పుడు ప్రచారానికి తెరతీస్తారా" అని సీఎం స్టాలిన్ ప్రశ్నలను సంధించారు.రాజకీయ దురుద్దేశంతోనే తమిళనాడుకు అన్యాయం ఇటీవలే కేంద్ర సర్కారుపై తమిళనాడు ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు తీవ్ర ఆరోపణలు చేశారు. ధర్మబద్ధంగా తమిళనాడు రాష్ట్రానికి ఎన్ని నిధులు అందాలో, అన్ని నిధులను కేంద్రం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. రాజకీయ దురుద్దేశంతోనే తమిళనాడుకు కేంద్ర సర్కారు ఇలాంటి అన్యాయం చేస్తోందన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి తగినన్ని నిధులను సాధించేందుకు తన నిరసనలను కొనసాగిస్తానని తంగం తెన్నరసు తేల్చి చెప్పారు. విద్యాహక్కు అమలు కోసం తమిళనాడుకు రూ.4వేల కోట్లను కేటాయించాల్సి ఉండగా, రూ.450 కోట్లనే కేంద్రం ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి ప్రాజెక్టులను నిర్మించి నిర్వహిస్తుంటామని, దానికి నిధులు అందకపోవడంతో శుద్ధిచేసిన తాగునీటి పంపిణీ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. రాష్ట్రంలోని జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఇంకా రూ.3,407 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని తమిళనాడు ఆర్థిక మంత్రి వివరించారు.ఎక్స్‌ప్రెస్ వేలు, రైల్వే ప్రాజెక్టుల్లోనూ మొండిచెయ్యిదేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు 8 కొత్త ఎక్స్‌ప్రెస్ వేలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి రూ.50,655 కోట్లను వెచ్చించనున్నారు. అయితే వీటిలో ఒక్క ఎక్స్‌ప్రెస్ వేను కూడా తమిళనాడుకు మంజూరు చేయకపోవడం గమనార్హం. కొత్త ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టుల కేటాయింపులో ఉత్తర్?ప్రదేశ్ (రూ.11,800 కోట్లు), గుజరాత్ (రూ.10,500 కోట్లు), మహారాష్ట్ర (రూ.17,800 కోట్లు) ప్రాధాన్యాన్ని పొందాయి. ఇవన్నీ బీజేపీ పాలిత రాష్ట్రాలే కావడం గమనార్హం. రైల్వే ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులోనూ ఉత్తర్?ప్రదేశ్ రాష్ట్రమే ముందంజలో నిలిచింది. ఆ రాష్ట్రానికి ఒక్క ఏడాదిలోనే రూ.19,858 కోట్లను మంజూరు చేశారు. అయితే తమిళనాడులోని రైల్వే ప్రాజెక్టులకు మూడేళ్లకుపైగా వ్యవధిలో రూ.19,068 కోట్లను కేటాయించారు.

# పండుగల సీజన్‌లో ఆర్థిక వ్యవస్థ పుంజుకోవటానికి జీఎస్‌టీ 2.0 ప్రధాన కారణం




**న్యూ ఢిల్లీ :**జీఎస్‌టీ సంస్కరణలు భారత్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపాయని, తద్వారా ఆశించిన ప్రయోజనాలను వినియోగదారులకు చేరుతున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. కొనుగోళ్లు భారీగా పెరిగాయని పేర్కొ న్నారు. శనివారం దిల్లీలో కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూశ్ గోయల్‌తో సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.నవరాత్రి వేడుకల తొలిరోజు జీఎస్‌టీ శ్లాబ్‌ల తగ్గింపు అమల్లోకి వచ్చినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ నిర్ణయాన్నిప్రజలు స్వాగతిస్తున్నట్లు చెప్పారు. 'జీఎస్‌టీ సంస్కరణల ఫలితంగా కొనుగోళ్లు పెరిగాయి. ప్రతి ఉత్పత్తి విషయంలో వినియోగదారులకు ప్రయోజనాలు అందిస్తున్నాయని మేం విశ్వసిస్తున్నాం. కొన్ని వస్తువుల విషయంలో వ్యాపార సంస్థలు జీఎస్?టీ రేటు తగ్గింపుతో వచ్చిన లాభాలను అంతకంటే ఎక్కువ మొత్తంలో వినియోగదారులకు అందించాయి. జీఎస్?టీ అనుగుణంగా ధరలు తగ్గించకపోవడంపై వినియోగదారుల వ్యవహారాల శాఖకు 3,169 ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో 3,075 ఫిర్యాదులను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ లోని నోడల్ అధికారులకు పంపించారు. మొత్తం 94 ఫిర్యాదులను ఆ శాఖ పరిష్కరించింది. వినియోగదారుల ఫిర్యాదులను మరింత వేగంగా పరిష్కరించేందుకు గ్రీవెన్స్ రిపోర్టింగ్ పోర్టల్‌లో కొత్త ఫీచర్‌ను తీసుకురానున్నాం. దీని ద్వారా ఫిర్యాదులు ఆయా ప్రాంతాల చీఫ్ కమిషనర్లకు నేరుగా చేరతాయి' అని నిర్మలా సీతారామన్ తెలిపారు తెలిపారు.

# తీరుమారని పాక్ ఆర్మీ చీఫ్ మళ్లీ అణు బెదిరింపు వ్యాఖ్యలు



**ఇస్లామాబాద్:** భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో తోక ముడిచిన పాక్ ఇప్పటికీ తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. ఓవైపు అఫ్గనిస్థాన్ తాలిబన్లు ముచ్చెమటలు పట్టిస్తున్నా, సొంతింట్లో తిరుగుబాట్ల కుంపటి రగులుతున్నా మేకపోత గాంభీర్యం ప్రదర్శిస్తోంది. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ తాజాగా మరోసారి భారత్‌ను అణ్వాయుధాల పేరుతో బెదిరించే ప్రయత్నం చేశారు.కాకుల్‌లోని పాకిస్థాన్ మిలటరీ అకాడమీ జరిగిన ఒక కార్యక్రమంలో ఆసిమ్ మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. అణ్వాయుధ ప్రపంచంలో పోరాటాలకు తావులేదని అంటూనే భారత్‌పై విషం కక్కారు. భారత్ నుంచి రెచ్చగొట్టే చర్యలు చిన్నగా ఉన్నా పాకిస్థాన్ ఊహించని విధంగా నిర్ణయాత్మకమైన జవాబు ఇస్తుందని అన్నారు. పాక్ తన శక్తి సామర్థ్యాలను పెంచుకుంటోందని, భారత భౌగోళిక భద్రతను దెబ్బతీయగలమని అన్నారు. యుద్ధం తర్వాత పరిణాలకు భారత్ బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు.ఆసిమ్ మునీర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంపై ఉగ్రదాడికి ముందుకూడా ఆయన కశ్మీర్ తమ 'జీవనాడి' అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందుకు ప్రతిగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత బలగాలు పాక్ లోపలకు చొచ్చుకెళ్లి 9 ఉగ్రవాద శిబిరాలను భారత బలగాలు నేలమట్టం చేశాయి. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాయి.

# పోలింగ్ రోజున ఉద్యోగులు, కార్మికులకు పెయిడ్ హాలిడే




**బిహార్:** బిహార్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. నవంబర్ 6, 2025 (గురువారం) మొదటి దశ, నవంబర్ 11, 2025 (మంగళవారం) రెండవ దశ పోలింగ్ రోజుల్లో అర్హులైన అందరు ఓటర్లకు పెయిడ్ హాలిడే ప్రకటించారు. ఇది 1951 రిప్రెజెంటేషన్ ఆఫ్ ది పీపుల్స్ యాక్ట్‌లోని సెక్షన్ 135బీ ప్రకారం అమలు చేస్తారు. ఈ నియమం హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పాల్గొనే ఓటర్లకు కూడా వర్తిస్తుంది.ఎవరికి ఈ సౌలభ్యం ఉంటుంది.. అనే విషయానికొస్తే, వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు ఈ వెసులుబాటు ఉంటుంది. వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు, ఇతర సంస్థల్లో పనిచేసే అర్హులైన ఓటర్లకు ఆయా రోజులలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పెయిడ్ లీవ్ లభిస్తుంది.డైలీ వేజ్, క్యాజువల్ వర్కర్లకు కూడా శాలరీ కటింగ్ లేకుండా చూస్తారు. ఎవరైనా సంస్థలు, కంపెనీల యాజమాన్యాలు ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే, వారికి జరిమానా విధించబడుతుంది. తమ కాన్స్టిట్యూన్సీలోనే కాకుండా, ఇతర ప్రాంతాల్లో పనిచేసే (ఉదా: ఇండస్ట్రియల్ లేదా వ్యాపార సంస్థల్లో) ఓటు హక్కు ఉన్నవారికి కూడా ఈ హాలిడే వర్తిస్తుంది. ఇది.. ఆర్థిక నష్టం కలుగకుండా, తమ సొంత ఊళ్లకి వెళ్లి ఓటు వేయడానికి అవకాశం కల్పిస్తుంది.

# లొంగిపోయేందుకు సిద్ధం ఛత్తీస్‌గఢ్ గరియాబంద్ నక్సలైట్ ఏరియా కమిటీ లేఖ



**గరియాబంద్:** ఛత్తీస్‌గఢ్‌లో శుక్రవారంనాడు పెద్దఎత్తున నక్సలైట్లు ఆయుధాలు విడిచి లొంగిపోయిన క్రమంలో గరియాబంద్ జిల్లాలోని ఉదంతి ఏరియా కమిటీ కూడా ఆ బాట పట్టింది. ఇందుకు సంబంధించి తాజాగా ఒక లేఖ విడుదల చేసింది. ఆయుధాలు విడిచిపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఈ విషయాన్ని గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఛేఖా ధ్రువకరించారు. వారి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఉదంతి కమిటి రాసిన లేఖను పరిశీలిస్తున్నట్టు తెలి పారుహింసను వీడి జనజీవన స్రవంతిలో కలవాలనుకోవడం సానుకూల పరిణామమని, గరి యాబంద్ ప్రాంతంలో చురుకుగా ఉన్న అనేక మంది నక్సలైట్లు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని మీడియా ద్వారా నిరంతరం విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నామని ఎస్పీ తెలిపారు.గోబ్రా, సీతానది, శక్తి సారన్‌గఢ్, రాయ్‌గఢ్ ప్రాంతాల్లో చురుకుగా ఉన్న మావోయిస్టులు వీలైనంత త్వరగా లొంగిపావాలని ఆయన కోరారు. ఏమాత్రం సంకోచం లేకుండా తనను నేరుగా సంప్రదించవచ్చని, ముందుగా లొంగిపోయే నక్సలైట్ల బాధ్యత పూర్తిగా తాము తీసుకుంటామని నిఖిల్ రఛేఖా అన్నారు.

# ఢిల్లీలో ఎంపీలకు కేటాయించిన ఫ్లాట్లలో భారీ అగ్నిప్రమాదం



**ఢిల్లీ, అక్టోబర్ 18:** రాజధాని ఢిల్లీలో ఎంపీలకు కేటాయించిన ఫ్లాట్ల సముదాయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. భారీ మంటలు, పెద్దఎత్తున పొగలు ఆకాశాన్ని తాకాయి. ఈ ఘటనకు కారణం ఇంకా తెలియలేదు. చుట్టుపక్కల ప్రాంతమంతా దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానికులు భయభ్రాంతులకు లోనయ్యారు. ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు తీసుకుంటున్నారు. పదిహేనుకు పైగా ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకుని, మంటల్ని అదుపులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నాయి.ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ అగ్నిప్రమాదంలో ఎవరూ గాయపడినట్టు తెలియరాలేదు. రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. మంటలు వేగంగా వ్యాపించాయని, పొగ విషపూరితమా, లేదా? అని తనిఖీ చేస్తున్నామని అగ్నిమాపక అధికారులు తెలిపారు. ఈ ఫ్లాట్లు ఎంపీలకు ప్రత్యేకంగా కేటాయించబడినవి కావడంతో, ఈ ఘటన రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశమైంది.ఢిల్లీలోని ఎంపీల నివాస సముదాయమైన బ్రహ్మపుత్ర భవనంలో ఈ భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అనేక ఎంపీల అపార్ట్‌మెంట్లకు మంటలు అంటుకున్నాయి. ఈ భవనంలో చాలా మంది లోక్‌సభ, రాజ్యసభనివాసంఉంటున్నారు. దీంతో ప్రమాదానికి గల కారణాలపై పెద్దఎత్తున దర్యాప్తు మొదలైంది.

# రష్యా నుంచి భారత్ ఇంధనం కొనుగోలు చేయదు: ట్రంప్



**వాషింగ్టన్:** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయదు అని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇదే అంశాన్ని ఆయన గతంలోనూ పేర్కొన్న విషయం తెలిసిందే. భారత్ ఇప్పటికే వెనక్కి తగ్గిందని, రష్యా నుంచి ఆయిల్ కొనడాన్ని ఆపేసిందన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో శుక్రవారం జరిగన భేటీ తర్వాత ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఆ సమయంలో కొన్ని కీలక వ్యాఖ్యలు చేవారు. రష్యా నుంచి భారత్ ఇంధనాన్ని కొనుగోలు చేయదని, ఆ నిర్ణయాన్ని వాళ్లు వెనక్కి తీసుకున్నారని, ఇప్పటికే రష్యా నుంచి 38 శాతం ఆయిల్‌ను భారత్ కొనుగోలు చేసిందని, ఇక భవిష్యత్తులో ఇంధన కొనుగోలు ఉండదని ట్రంప్ అన్నారు.కొన్ని రోజుల క్రితం వైట్‌హౌజ్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయడం లేదని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చినట్లు చెప్పారు. రష్యా నుంచి భారత్ ఇంధనాన్ని కొనుగోలు చేయడం పట్ల సంతోషంగా లేనని, ఆయన హామీ ఇచ్చారని, అదో పెద్ద నిర్ణయం అని ట్రంప్ అన్నారు. ఈ అంశంలో ట్రంప్, మోదీ మధ్య ఫోన్ సంభాషణ జరిగినట్లు వచ్చిన వార్తలను భారత సర్కారు ఖండించింది.

# డ్యూడ్ రివ్యూ ప్రదీప్ రంగనాథన్ హ్యాట్రిక్ కొట్టాడా



యూత్ అభిరుచులు ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి. వాళ్ల పల్స్ అందరికీ అందదు. అయితే ఈ విషయంలో ఒక కొత్త ఫార్ములాతో వచ్చాడు ప్రదీప్ రంగనాథన్. యూత్ కి నచ్చేలా లవ్ టుడే, డ్రాగన్ సినిమాలతో విజయాలు అందుకున్నాడు. ఇప్పుడు 'డ్యూడ్' ప్రమోషనల్ కంటెంట్‌లో కూడా అదే వైబ్ కనిపించింది. పైగా మైత్రీ మూవీ మేకర్స్ లాంటి పెద్ద సంస్థ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈసారి అంచనాలు కూడా పెరిగాయి. మరి ప్రదీప్ హిట్ ఫార్ములా మరోసారి వర్క్ అయ్యిందా..? తన ఖాతాలో హ్యాట్రిక్ పడిందా..?కథ:గగన్ (ప్రదీప్ రంగనాథ్) కుందన (మమిత బైజు) బావమరదళ్లు. చిన్నప్పటి నుంచి ఫ్రెండ్స్ లా పెరుగుతారు. కాలేజ్ డేస్ తర్వాత గగన్ కి లవ్ ప్రపోజ్ చేస్తుంది కుందన. అయితే తనపై లవ్ లాంటి ఫీలింగ్ లేదని ఫ్రెండ్ గానే చూశానని చెప్తాడు గగన్. కుందన చాలా బాధపడుతుంది. కుందన దూరమైన తర్వాత గగన్ కి తనపై లవ్ ఫీలింగ్స్ స్టార్ట్ అవుతాయి. మేనమామ కూతురే కావడంతో ఇంట్లో పెళ్లికి కూడా ఏర్పాట్లు చేసేస్తారు. సడన్ గా కుందన, గగన్ కి ఓ షాకింగ్ మేటర్ చెబుతుంది. ఏమిటా మేటర్? ఈ జంట ఒక్కటైయిందా? కుందన జీవితంలోకి వచ్చిన ఓ కొత్త వ్యక్తి కారణంగా ఈ కథ ఎలాంటి మలుపులు తిరిగిందనేది మిగతా కథ.విశ్లేషణ :యూత్ ఫుల్ కోటింగ్ వేసిన 'పరువు హత్య' జానర్ కథ ఇది. ఈ కథకు స్ఫూర్తి ఆర్య 2 సినిమా అని స్వయంగా దర్శకుడు కీర్తి ఈశ్వరన్ చెప్పాడు. నువ్వే కావాలి లాంటి ప్రేమకథకి పరువు హత్య అనే కాన్సెప్ట్ జోడించి ఆర్య 2 ట్రాక్‌ని ఫిట్ చేస్తే తయారైన కథ ఇది. గగన్ పెళ్లి మండపంలో చేసే అల్లరితో కథ మొదలౌతుంది. గగన్ కుందన కెమిస్ట్రీ, శరత్ కుమార్ ట్రాక్, కొన్ని యూత్ ఫుల్ ఎలిమెంట్స్ తో బిగినింగ్ లో సరదాగానే సాగుతుంది. ఎప్పుడైతే పరువు, హత్య కోణం తెరపైకి వస్తుందో. ఈ యూత్ ఫుల్ కంటెంట్ కన్ఫ్యూజన్ లో పడుతుంది. అటు కామెడీకి ఫిట్ కాక ఇటు సీరియస్ నెస్ లేకుండా ఒక డైలమాలోకి చేరుతుంది. ఇందులో రెండు ప్రేమకథలు వున్నాయి. గగన్, కుందన పాత్రల్లో వుండే కెమిస్ట్రీ మరో ప్రేమకథలో కనిపించదు. దీంతో ఆ ట్రాక్ అంతా బహీనంగా మారుతుంది. క్లైమాక్స్ కి వచ్చేసరికి ఎమోషనల్ ఎడింగ్ ఇవ్వాలనే ప్రయత్నం చేశారు. అయితే అక్కడ భావోద్వేగాలకు సరైన అవకాశం దొరకలేదు. దీనికి కారణం కూడా ఈ రెండు ప్రేమకథలని సరిగ్గా డీల్ చేయలేదు. అటు హానర్ కిల్లింగ్ పాయింట్ కూడా ఎలివేట్ కాలేదు. చివర్లో ఒక మెసేజ్ ఇచ్చే ప్రయత్నం జరిగింది. అయితే అది కేవలం డైలాగ్ కి పరిమితమైనట్లు కనిపించింది. దానికి సన్నివేశ బలం దొరికుంటే సినిమా ఇంకా బెటర్ గా మెరుగ్గా వుండేది

నటీనటులు నటనగగన్ పాత్రలో ప్రదీప్ ఒదిగిపోయాడు. తన ఎనర్జీ ఈ సినిమాకి ప్లస్. మమిత కూడా ఆకట్టుకుంది. నిజానికి మంచి జోడి ఇది. వీరి మధ్య ప్రేమకథకి పెద్ద పీటవేసుకుంటే బావుండేది. పార్ధు పాత్రలో కనిపించిన నటుడికి కథలో భాగం వుంది కానీ నటనలో లేదు. శరత్ కుమార్ పాత్ర హైలెట్. ఈ కథని కొత్త మలుపు తిప్పిన పాత్ర ఆయనది. రోహిణీ సహజంగా కనిపించింది. మిగతా నటులు పరిధిమేర కనిపించారు.

టెక్నికల్ గాసాయి అభ్యంకర్ సంగీతం తాజా ఫీల్ అందించేలా సాగుతుంది. బూమ్ బూమ్ పాటని వాడుకుతున్న తీరు బావుంది. నేపథ్య సంగీతం ఎనర్జిటిక్ గా చేశాడు. నికేత్ బొమ్మి కెమరా వర్క్ రిచ్ గా వుంది. ప్రొడక్షన్ డిజైన్, కాస్ట్యూమ్స్ అన్ని డిపార్ట్మెంట్స్ లో మైత్రీ మూవీ మేకర్స్ క్యాలిటీ కనిపించింది.ప్లస్ పాయింట్స్.. ప్రదీప్, మమిత నటనకొన్ని మూమెంట్స్‌నేపథ్య సంగీతం, ప్రొడక్షన్ క్యాలిటీమైనస్ పాయింట్స్ ప్రేమకథల్లో బలం లేకపోవడంఎమోషనల్ కనెక్షన్ మిస్ కావడంరేటింగ్: 2.75/ 5

# తెలుసు కదా' మూవీ రివ్యూ




సినిమా పేరు: తెలుసు కదా తారాగణం: సిద్ధు జొన్నలగడ్డ, రాశీఖన్నా, శ్రీనిధిశెట్టి, వైవా హర్ష దర్శకత్వం: నీరజా కోనా డీవోపీ: జ్ఞానశేఖర్‌సంగీతం: తమన్‌నిర్మాతలు: టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్‌అందమైన హీరోయి న్లు రాశీఖన్నా, శ్రీనిధి శెట్టి. జోష్‌ఫుల్ హీరో సిద్ధు జొన్నలగడ్డ. భారీ నిర్మాణ సంస్థ.. వీటన్నింటితోపాటు తమన్ సంగీత దర్శకత్వంలో విడుదలైన పాటలు.. ముఖ్యంగా 'మల్లిక గంధా..' సాంగ్.. ఇవన్నీ 'తెలుసు కదా'పై విడుదలకు ముందే అంచనాలు పెంచాయి. స్టార్ క్యాస్ట్యూమ్ డిజైనర్ కోనా నీరజా ఈ సినిమా ద్వారా దర్శకురాలిగా పరిచయం కావడం ఈ సినిమా విషయంలో మరో ఆసక్తికరమైన విషయం. ఎట్టకేలకు ఈ దీపావళి కానుకగా భారీ కాంపిటేషన్ నడుమ 'తెలుసు కదా' సినిమా ఈ శుక్రవారం విడుదలైంది. మరి ఈ సినిమా అందరి అంచనాలనూ నిజం చేసిందా? అందరికీ నచ్చేలా కోనా నీరజా ఈ సినిమా తీసిందా? ఈ ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే ముందు కథలోకి వెళ్దాం.కథవరుణ్(సిద్ధు జొన్నలగడ్డ) అనాధగా పెరిగి, ఆర్థికంగా ఎదిగిన కుర్రాడు. తనకంటూ ఓ మంచి కుటుంబాన్ని ఏర్పరచుకోవాలనే కలలు కంటూ ఉంటాడు. ఈ ప్రయత్నంలోనే ఓ అమ్మాయికి దగ్గరవుతాడు. కానీ కొన్ని కారణాలవల్ల అది బ్రేక్ అప్ అవుతుంది. దాంతో మానసికంగా డిస్ట్రబ్ అవుతాడు. మళ్లీ కొత్త లైఫ్ లీడ్ చేయాలనుకుంటాడు. ఈ ప్రయత్నంలో భాగంగా అంజలి(రాశీఖన్నా)ను పెళ్లి చేసుకుంటాడు. వైవాహిక జీవితం ఆనందంగా గడిచిపోతూ ఉంటుంది. అంతలో ఊహించని ట్విస్ట్.. అంజలి గర్భసంచిలో సమస్య ఉన్న కారణంగా తను బిడ్డను మోయలేదని డాక్టర్లు తేల్చేస్తారు. కుటుంబం కోసం తపించే వరుణ్ ఈ వార్తను భరించలేకపోతాడు. అంజలి వేరే మార్గాలను అన్వేషించే క్రమంలో డాక్టర్ రాగా(శ్రీనిధి)ని కలుస్తుంది. తమ బిడ్డనే మరొక స్త్రీ గర్భం ద్వారా సరోగసీ విధానంతో పొందవచ్చని తెలుసుకుంటుంది. తమ బిడ్డను మోసేందుకు సహకరించే స్త్రీ కోసం అంజలి అన్వేషిస్తున్న సమయంలో డాక్టర్ రాగా అందుకు ఒప్పుకుంటుంది. నిజానికి ఈ డాక్టర్ రాగా ఎవరో కాదు. వరుణ్ ఎక్స్ లవర్. తాను చేసిన తప్పును దిద్దుకునేందుకే వరుణ్ బిడ్డను మోసేందుకు అంగీకరిస్తుంది. ఆ తర్వాత జరిగిన పరిణామాలేంటి? తన బిడ్డను మోసేది తాను ప్రేమించిన అమ్మాయే అని తెలిసిన తర్వాత వరుణ్ రియాక్షన్ ఏంటి? రాగా, వరుణ్‌ల ప్రేమ వ్యవహారం అంజలికి ఎలా తెలిసింది? తెలిశాక పరిణామాలేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.విశ్లేషణచాలాకాలం తర్వాత తెలుగు తెరపై కనిపించిన కొత్త కథ ఇది. దూరమైన ప్రియురాలే, తాను ప్రేమించిన వ్యక్తి భార్యకు సరోగసీ ద్వారా బిడ్డను కనిపెట్టడం ఇంతవరకూ తెలుగుతెరపై రాలేదు. ఇంత కొత్తగా ఆలోచించిన దర్శకురాలు కోనా నీరజను మాత్రం కచ్చితంగా అభినందించాల్సిందే. కథ కొత్తది కావడంతో ఆటోమేటిగ్గా సన్నివేశాలన్నీ ఫ్రెష్‌గానే కనిపిస్తాయి. ఇప్పటివరకూ తెలుగుతెరపై చూడని ఓ వింత సంఘర్షణ ఈ సినిమాలో చూడొచ్చు. ముఖ్యంగా ప్రథమార్థం సినిమా చాలాబాగుంది. ప్రతి సన్నివేశాన్నీ కోనా నీరజ చాలా చక్కగా రాసుకున్నది. ముఖ్యంగా ఆమె రైటింగే సినిమాకు ప్రధాన బలం. ముగ్గురు వ్యక్తుల చుట్టూ అద్భుతమైన భావోద్వేగాలతో కథ సాగింది. విచిత్రమైన వ్యక్తిత్వాలు, తత్ఫలితంగా ఊహించని మలుపులు.. సాఫీగా సాగుతుందిలే అనుకునేలోపు అనుకోని ట్విస్ట్.. ప్రథమార్థం ఆడియన్స్‌ని సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టింది దర్శకురాలు కోనా నీరజా. ఇక ద్వితీయార్థం హీరో పాత్రచిత్రణ సర్కాస్టిగ్గా అనిపిస్తుంది. కట్టుకున్న ఇల్లాలు ఒకవైపు.. తమ బిడ్డను తన కడుపులో మోస్తూ తన తప్పును దిద్దుకున్న ఎక్స్ లవర్ ఒకవైపు.. వీరిద్దరి విషయంలో కృతజ్ఞతాభావంతో ఉండాల్సిన హీరో వారిద్దరి దగ్గర సర్కాస్టిగ్గా బిహేవ్ చేస్తుంటాడు. అసలు తనెందుకు అలా బిహేవ్ చేస్తున్నాడు? అనే విషయాన్ని డైరెక్టర్ సరిగ్గా కన్వే చేయలేకపోయారేమో అనిపిస్తుంది. అసలు హీరో మనసులో ఉద్దేశం ఏంటి? అనేది మనకు అర్థం కాదు. భార్య అంటే ఇష్టం అంటాడు. ఎక్స్ లవర్‌ని ఇంకా ప్రేమిస్తున్నానంటాడు. భార్య సమక్షంలోనే ఎక్స్ లవర్‌తో చనువుగా ఉంటాడు.. ఈ చర్యలన్నీ ఇబ్బందిగా అనిపిస్తాయి. అసలు ప్రథమార్థంలో చూపించిన కథకు కొనసాగింపు ఇది కాదేమో అనిపిస్తుంది ద్వితాయార్థం చూస్తే. ఏదిఏమైనా సెకండాఫ్‌లో కొన్ని సన్నివేశాలు మాత్రం ఆకట్టుకుంటాయి. ముక్కోణపు ప్రేమకథలు మనం ఎన్నో చూశాం. కానీ ఇది విభిన్నమైన ముక్కోణపు ప్రేమకథ.

నటీనటులుసిద్ధు ఎప్పటిలాగే తనదైన జోష్‌తో చెలరేగిపోయాడు. ఆద్యంతం అద్భుతమైన నటనతో కట్టిపడేశాడు. టిల్లు స్కేర్‌కు ఇది పూర్తి భిన్నమైన పాత్ర. ఆ పాత్రకు తగ్గట్టు డిగ్నిటీగా, ట్కస్టైలిష్‌గా, సెటైరికల్‌గా, ఎమోషనల్‌గా తనలోని మంచి నటుడ్ని ఆవిష్కరించాడు సిద్ధు. ఇక రాశీఖన్నా తాను మంచి నటిని అని మరోసారి నిరూపించింది. ముఖ్యంగా భర్త గురించి నిజం తెలిశాక, ఆ సంఘర్షణను ఆమె వ్యక్తపరిచిన తీరు చాలాబావుంది. ఇష్టం, కోపం, ప్రేమా అన్నింటినీ పలికించేందుకు అవకాశం ఉన్న పాత్ర రాశీఖన్నాది. ఇక శ్రీనిధి చాలా అందంగా ఉంది. తనది కూడా కథలో చాలా ఇంపార్టెంట్ రోల్. తన పాత్రలో కూడా ఎన్నో సంఘర్షణలుంటాయి. తాను కూడా తన పాత్రకు పూర్తిస్థాయిలో న్యాయం చేసింది. ఇక ఈ ఎమోషన్స్ మధ్య వైవా హర్ష ఆడియన్స్‌కి ఓ రిలీఫ్. కనిపించిన ప్రతిసారీ నవ్వించారు.

సాంకేతికంగాకోనా నీరజ చాలా ట్కస్టైలిష్‌గా ఈ సినిమా తీశారు. మంచి కథ రాసుకున్నారు. డైలాగులు కూడా చాలా చక్కగా, శబ్దసౌందర్యంతో ఉన్నాయి. అయితే.. ద్వితీయార్థం విషయంలో కాస్త జాగ్రత్త పడితే బావుండేదనిపించింది. ఇక ఈ సినిమాకు ప్రధాన బలం తమన్ సంగీతం. పాటలు, నేపథ్య సంగీతం నిజంగా సూపర్. జ్ఞానశేఖర్ ఓ అందమైన పెయింటింగ్‌లా ఈ సినిమాను మలిచారు. ఆయన ఛాయాగ్రహణం ఈ సినిమాకు ఓ ఎస్సెట్. సెకాండాఫ్‌లో ఎడిటింగ్ అవసరం అనిపించింది.మొత్తంగా 'తెలుసుకదా' మంచి షనల్ జర్నీ. యూత్‌కే కాదు, సగటు ప్రేక్షకులకు కూడా నచ్చే అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి.బలాలుకథ, ప్రథమార్థం, సంభాషణలు, నటీనటుల నటన, సంగీతం, కెమెరా. బలహీనతలుద్వితీయార్థం, సెకాండాఫ్ స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్.రేటింగ్ : 3/5

# బంతి పూలతోటలో ముద్దబంతిలా




యూట్యూబ్ స్టార్ అనన్య శర్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. 30 వెడ్స్ 21 అనే వెబ్ సిరీస్‌తో ఈ ముద్దుగుమ్మ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా సింపుల్ లుక్‌లో తన క్యూట్‌నెస్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. మరి మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.అందాల ముద్దుగుమ్మ అనన్య శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ చాయ్ బిస్కెట్, బాయిస్ ఫార్ముల ఛానెల్స్‌లోని షార్ట్ ఫిలిమ్స్‌తో మంచి పాపులారిటీ సంపాదించుకుంది. ముఖ్యంగా 30 వెడ్స్ 21 వెబ్ సిరీస్‌లో ఈమె నటనకు అందరూ ఫిదా అయిపోయారు. ఈ సిరీస్‌తోనే తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ బ్యూటీ.అందాల ముద్దుగుమ్మ అనన్య శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ చాయ్ బిస్కెట్, బాయిస్ ఫార్ముల ఛానెల్స్‌లోని షార్ట్ ఫిలిమ్స్‌తో మంచి పాపులారిటీ సంపాదించుకుంది. ముఖ్యంగా 30 వెడ్స్ 21 వెబ్ సిరీస్‌లో ఈమె నటనకు అందరూ ఫిదా అయిపోయారు. ఈ సిరీస్‌తోనే తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ బ్యూటీ.ఈ అమ్మడు వరంగల్ జిల్లా కు చెందినది. కానీ చెన్నైలో వీఐటీలో ఇంజనీరింగ్ చదువుతుంది. చిన్నప్పటి నుంచే ఈ బ్యూటీకి నటన అంటే చాలా ఇష్టం. దీంతో యూట్యూబ్ ఛానెల్‌లో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని ఇప్పుడు ఏకంగా స్టార్ హీరోల సినిమాల్లో కీలక పాత్రల్లో మెరుస్తుంది.ఈ అమ్మడు వరంగల్ జిల్లా కు చెందినది. కానీ చెన్నైలో వీఐటీలో ఇంజనీరింగ్ చదువుతుంది. చిన్నప్పటి నుంచే ఈ బ్యూటీకి నటన అంటే చాలా ఇష్టం. దీంతో యూట్యూబ్ ఛానెల్‌లో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని ఇప్పుడు ఏకంగా స్టార్ హీరోల సినిమాల్లో కీలక పాత్రల్లో మెరుస్తుంది.ఈ బ్యూటీ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీంతో యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్సలో చాలా ఆఫర్స్ రావడంతో చాలా వాటిల్లో నటించి, యూట్యూబ్ స్టార్‌గా పాపులారిటీ సంపాదించుకుంది. తర్వాత సిల్వర్ స్క్రీన్ పై ఎంట్రీ ఇచ్చి, పలు సినిమాల్లో తన నటనతో అందరినీ ఆకట్టుకుంటుంది.ఈ బ్యూటీ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీంతో యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్సలో చాలా ఆఫర్స్ రావడంతో చాలా వాటిల్లో నటించి, యూట్యూబ్ స్టార్‌గా పాపులారిటీ సంపాదించుకుంది. తర్వాత సిల్వర్ స్క్రీన్ పై ఎంట్రీ ఇచ్చి, పలు సినిమాల్లో తన నటనతో అందరినీ ఆకట్టుకుంటుందిఈ బ్యూటీ ఏకంగా రామ్ చరణ్, గేమ్ చేంజర్, లక్కీ భాస్కర్ వంటి సినిమాల్లో కీలక పాత్రలో నటించి మెప్పించింది. అంతే కాకుండా ప్రస్తుతం ఈ చిన్నది వెబ్ సిరీస్‌లే కాకుండా పలు సినిమాల్లో కూడా ఛాన్స్ కొట్టేసి, వరస ప్రాజెక్టలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు టాక్.ఈ బ్యూటీ ఏకంగా రామ్ చరణ్, గేమ్ చేంజర్, లక్కీ భాస్కర్ వంటి సినిమాల్లో కీలక పాత్రలో నటించి మెప్పించింది. అంతే కాకుండా ప్రస్తుతం ఈ చిన్నది వెబ్ సిరీస్‌లే కాకుండా పలు సినిమాల్లో కూడా ఛాన్స్ కొట్టేసి, వరస ప్రాజెక్టలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు టాక్.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా సింపుల్ లుక్‌లో ఉదయకిరణాలలో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా సింపుల్ లుక్‌లో ఉదయకిరణాలలో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

# మరోసారి గొప్ప మనసు చాటుకున్న 'బేబీ' నిర్మాత




టాలీవుడ్ ప్రముఖ నిర్మాత ఎస్కేఎన్ అలియాస్ శ్రీనివాస్ కుమార్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. బేబీ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారాయన. ప్రస్తుతం ప్రభాస్ ది రాజాసాబ్ తో పాటు పలు సినిమాలను నిర్మించే పనుల్లో బిజీగా ఉంటున్నారు. సినిమాల సంగతి పక్కన పెడితే తన ఉపన్యాసాలు, కామెంట్స్, సోషల్ మీడియా పోస్టులతో తరచూ వార్తల్లో నిలుస్తుంటారు ఎస్కేఎన్. ఒక్కోసారి ట్రోలింగ్, విమర్శలు కూడ ఎదుర్కొంటుంటారు. అయితే ఒక్క విషయంలో మాత్రం ఎస్కేఎన్ ను మెచ్చుకోవచ్చు. కుడి చేత్తో చేసిన సాయం ఎడమ చేతికి కూడా తెలియకూడదన్న మాటను నిజం చేస్తూ గుప్త దానాలు చేస్తుంటారు ఎస్కేఎన్. కష్టాల్లో ఉన్న ఎంతో మందికి ఆపన్న హస్తం అందించారీ నిర్మాత. ఇబ్బందుల్లో ఉన్నామని ఎవరైనా సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే చాలు వెంటనే రెస్పాండ్ అవుతారు ఎస్కేఎన్. అన్ని విషయాలు కనుక్కొని మరీ సాయం చేస్తారు. తాజాగా మరోసారి గొప్ప మనసు చాటుకున్నారీ నిర్మాత.ఇటీవల మహేష్ బాబు వీరాభిమాని రాజేష్ అనే వ్యక్తి మరణించాడు. దీంతో ఆయన స్నేహితులు రాజేష్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేశారు. రాజేష్ కు ఇద్దరు పిల్లలు ఉన్నారని, దాతలు తన కుటుంబాన్న ఆదుకోవాలని బ్యాంక్ కు సబంధించిన వివరాలను షేర్ చేశారు. ఈ పోస్ట్ కాస్త ఎస్కేఎన్ దృష్టి కూడా వెళ్లడంతో వెంటనే ఆయన స్పందించారు.'ఒక హీరో అభిమానిగా నేను మరొక అభిమాని భావోద్వేగాలను, ఉద్వేగాలను అర్థం చేసుకోగలను.

# పవన్ కళ్యాణ్, తారక్, రిజక్ట్ చేసిన సినిమాలతో సూపర్ హిట్ కొట్టిన హీరో



చిత్ర పరిశ్రమలో ఒకరి కోసం రాసుకున్న కథతో మరో హీరో సినిమా చేసి బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడం కామన్. ఇలా చాలా వరకు అందరి హీరోల విషయంలో జరుగుతూనే ఉంటుంది. అంతే కాకుండా ఒక హీరో రిజక్ట్ చేసిన మూవీతో మరో హీరో సూపర్ హిట్ అందువకోవడం కూడా కామన్. అయితే ఓ హీరో ఏకంగా, టాలీవుడ్ స్టార్ హీరోలైన పవన్ కళ్యాణ్, తారక్, అల్లు అర్జున్ రిజక్ట్ చేసిన సినిమాలతో ఏకంగా బ్లాక్ బస్టర్స్ అందుకున్నాడంట. మరి ఇంతకీ ఆ హీరో ఎవరో చూసేద్దామా?టాలీవుడ్ మాస్ మహారాజ్ రవితేజ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ హీరో చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన తొలినాళ్లలో చాలా కష్టాలు ఎదుర్కొని, ఇప్పుడు స్టార్‌హీరోగా తన సత్తా చాటుతున్నాయి. అయితే ఈ హీరో పవన్ కళ్యాణ్, తారక్, బన్నీ రిజక్ట్ చేసిన సినిమాలతో ఏకంగా ఆరు బ్లాక్ బస్టర్ హిట్స్ తన ఖాతాలో వేసుకున్నాడంట. ఇంతకీ అవి ఏ సినిమాలంటే?టాలీవుడ్ మాస్ మహారాజ్ రవితేజ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ హీరో చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన తొలినాళ్లలో చాలా కష్టాలు ఎదుర్కొని, ఇప్పుడు స్టార్‌హీరోగా తన సత్తా చాటుతున్నాయి. అయితే ఈ హీరో పవన్ కళ్యాణ్, తారక్, బన్నీ రిజక్ట్ చేసిన సినిమాలతో ఏకంగా ఆరు బ్లాక్ బస్టర్ హిట్స్ తన ఖాతాలో వేసుకున్నాడంట. ఇంతకీ అవి ఏ సినిమాలంటే?రవితేజ సినిమాలంటేనే అందరికీ ముందుగా గుర్తు వచ్చే సినిమా ఇడియట్. ఈ మూవీ థియేటర్లలో రిలీజై హిస్టరీ క్రియేట్ చేసిందనే చెప్పాలి. ఇప్పటికి కూడా ఇడియట్ మూవీ టీవీల్లో వస్తుందంటే చాలా మంది టీవీలకే అతుక్కపోతారు. అంతలా ఈ మూవీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అంతే కాకుండా ఈ సినిమాతోనే రవితేజ ఓవర్ నైట్ స్టార్ హీరోల క్లబ్‌లో చేరిపోయాడు. అయితే ఈ మూవీని ముందుగా దర్శకుడు పవన్ కళ్యాణ్‌తో తీయాలి అనుకున్నాడంట. కానీ పవర్ స్టార్ ఈ మూవీని రిజక్ట్ చేయడంతో రవితేజ ఈ సినిమా తీసి బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు.రవితేజ సినిమాలంటేనే అందరికీ ముందుగా గుర్తు వచ్చే సినిమా ఇడియట్. ఈ మూవీ థియేటర్లలో రిలీజై హిస్టరీ క్రియేట్ చేసిందనే చెప్పాలి. ఇప్పటికి కూడా ఇడియట్ మూవీ టీవీల్లో వస్తుందంటే చాలా మంది టీవీలకే అతుక్కపోతారు. అంతలా ఈ మూవీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అంతే కాకుండా ఈ సినిమాతోనే రవితేజ ఓవర్ నైట్ స్టార్ హీరోల క్లబ్‌లో చేరిపోయాడు. అయితే ఈ మూవీని ముందుగా దర్శకుడు పవన్ కళ్యాణ్‌తో తీయాలి అనుకున్నాడంట. కానీ పవర్ స్టార్ ఈ మూవీని రిజక్ట్ చేయడంతో రవితేజ ఈ సినిమా తీసి బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు.రవితేజ మూవీస్‌లో అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి అనే మూవీ చాలా మందికి ఇష్టం ఉంటుంది. ఈ మూవీ కూడా రిలీజై సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ మూవీ కూడా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రిజక్ట్ చేయడంతో రవితేజ వరకు వెళ్లిందంట, అలాగే మాస్ మహారాజ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్ మూవీస్‌లో భద్ర ఒకటి. ఈ మూవీని బోయపాటి శ్రీనివాస్ తెరకెక్కించాడు. అయితే ఈ మూవీని దర్శకుడు ముందుగా బన్నీతో తీయాలి అనుకున్నాడంట. కానీ అల్లు అర్జున్ ఈ చిత్రాన్ని డేట్స్ కుదరకపోవడంతో రిజక్ట్ చేయడంతో ఈ ఛాన్స్ రవితేజకు వెళ్లింది. ఈ మూవీతో మరో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు.రవితేజ మూవీస్‌లో అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి అనే మూవీ చాలా మందికి

# అవెంజర్స్‌ని తలపించేలా జై హనుమాన్



'జై హనుమాన్'లో హనుమంతుడిగా రిషబ్‌శెట్టి స్టిల్స్ విడుదలైన నాటినుంచి ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూస్తామా అని ఆడియన్స్ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఇన్నాళ్లూ ఈ సినిమా ప్రీప్రొడక్షన్ వర్క్ మాత్రమే జరిగింది. బౌండ్ స్క్రిప్ట్ కూడా సిద్ధమైంది. రిషబ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే ఆలస్యం షూటింగ్ మొదలుపెట్టేందుకు దర్శకుడు ప్రశాంత్‌వర్మ రెడీగా ఉన్నారు. ఎట్టకేలకు అందరి ఎదురు చూపులకూ తెరదించుతూ.. ఇన్నాళ్లు 'కాంతార: చాప్టర్ 1' షూటింగ్‌లో బిజీగా ఉన్న రిషబ్.. ఇక 'జై హనుమాన్' సెట్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.డిసెంబర్ నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నది. ఇదొక కల్పిత కథ అని, సంభ్రమాశ్చర్యాలకు లోను చేసేలా ఇందులోని కథ, కథనాలుంటాయని, హాలీవుడ్ 'అవైంజర్స్' చిత్రాన్ని తలపించేలా ఈ చిత్రం తెరకెక్కనున్నదని ఫిల్మ్‌నగర్ సమాచారం.